ప్రజాశక్తి
ఆదివారం 1 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఖరీఫ్ సాగు 50 శాతం..

- వర్షాలతో స్వల్పంగా పెరిగిన పంటల విస్తీర్ణం
- 40 వేల హెక్టార్లలో కంది.. 25 వేల హెక్టార్లలో మిరప

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సెప్టెంబరులో వర్షాలు ఆశాజనకంగా కురవడంతో ఖరీఫ్ సాగు స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం 50 శాతం విస్తీర్ణంలో వివిధ పంటలు సాగు చేశారు. ఇక నుంచీ రబీ పంటల సాగు మొదలుకానుంది. ఖరీఫ్‌కు సీజను అయిపోయింది. ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 2.17 లక్షల హెక్టార్లకుగానూ ఇప్పటివరకూ లక్షా 9 వేల హెక్టార్లలో పంటల సాగు జరిగింది. సెప్టెంబరులో సాధారణ వర్షపాతం మించి వర్షం కురిసింది. దీంతో సాగు ముందుకు సాగింది. సాగు ఎక్కువగా కంది, మిరప కనిపిస్తోంది. కంది 40,241 హెక్టార్లలో సాగు జరిగింది. మిరప 25 వేల హెక్టార్లలో వేశారు. మిగతా పంటలు స్వల్పం గానే సాగు చేశారు. బోర్లు, బావుల కింద 5932 హెక్టార్లలో వరి సాగు ▶ 3లో

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- మెడికల్ క్యాంప్ ఏర్పాటు శుభపరిణామం • కలెక్టర్ దినేష్‌కుమార్

3లో

ఫారం-7

అక్రమ దరఖాస్తుదారులపై కేసు

- ఇప్పటివరకు 12 మందిపై నమోదు..
- మరికొందరిపై కేసులు నమోదయ్యే పరిస్థితి
- పర్చూరులో 14 వేలకు పైగా ఓట్ల తొలగింపు కోసం దరఖాస్తులు

పర్చూరులో ఫారం-7 ధరఖాస్తుల పరిశీలన చేస్తున్న తహశీల్దార్, అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్చూరు నియోజవర్గంలో అక్రమంగా ఓట్లను తొలగించాలన్న అధికారపార్టీ నేతల కుట్రలు భగ్నమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఫారం-7 దరఖాస్తు చేసిన వారిపై ఎన్నికల అధికారుల ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే 12 మందిపై కేసులు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో మరింత మందిపై పోలీసు కేసులు నమోదయ్యే పరిస్థితులు ఉన్నట్లు తెలుస్తోంది.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎలాగైనా ఈ పర్యాయం పర్చూరు నుంచి వైసిపి అభ్యర్థిని గెలిపించుకోవాలన్న ప్రయత్నాల్లో అక్కడ టిడిపికి చెందిన ఓట్లను గణనీయంగా తొలగించడం ద్వారా తమ గెలుపు అవకాశాలను మెరుగుపరచుకోవాలని అధికార పార్టీ నేతలు భావించారు. ఈ మేరకు 2013 నుంచి 2019 వరకు టిడిపి నేతల ప్రోద్బలంతో పర్చూరు నియోజకవర్గంలో భారీగా దొంగ ఓట్లు నమోదు అయ్యాయని విస్తృతంగా ప్రచారం చేపట్టిన నేతలు గ్రామాల్లో ఉన్న తమ అనుచరుల ద్వారా వందల సంఖ్యలో ఫారం-7 దరఖాస్తు చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు ఒక్కరు 5 దరఖాస్తుల వరకు ఇవ్వవచ్చన్న అంశాన్ని తుంగల్లో తొక్కారు. ఈ కారణంగా బాపట్ల జిల్లాలో చేపట్టిన ఓటరు సర్వేలో జిల్లాఅంతటా ఓట్ల తొలగింపు కోసం ఫారం-7 దరఖాస్తులు 32 వేల వరకు రాగా ఒక్క పర్చూరు నియోజక వర్గంలోనే 14,500కు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఒక్కొక్క బూత్ నుంచి ఒకే వ్యక్తి ద్వారా వందల సంఖ్యలో ఫారం-7 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా పర్చూరు నియోజకవర్గంలో ఫారం-7 దరఖాస్తులను పరిశీలిస్తే 20కి పైగా ఫారం-7లు 124 మంది ఇచ్చారు. ఆన్‌లైన్‌లో ఫారం-7 ద్వారా ఓటరు ప్రమేయం లేకుండా వారి పేర్లతో అయా గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన కొందరు దరఖాస్తులు చేశారు. బతికి ఉన్న వారిని కూడా చనిపోయారని పేర్కొంటూ ఓట్ల తొలగింపులకు దరఖాస్తు చేశారు. టిడిపి చెందిన వారి ఓట్ల తొలగింపు కోసం అక్రమ పద్ధతుల్లో జరుగుతున్న ప్రయత్నాల గురించి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ రావు కేంద్ర, రాష్ట ఎన్నికల సంఘ అధికారులకు ఫిర్యాదులు చేశారు. కానీ అధికారపార్టీ నేతల కనుసన్నల్లో పనిచేస్తున్న అధికారులు ఫారం-7 దరఖాస్తులపై ▶ 3లో

తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు..

- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో 'క్విడ్ ప్రో కో'
- నారా లోకేష్ కనుసన్నల్లోనే భూముల కొనుగోలు
- ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్

మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తప్పు చేసిన వారికి కోర్టుల ద్వారా శిక్షలు పడతాయని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనలలో క్విడ్ ప్రో కో జరిగిందని, భూముల కొనుగోళ్ళ వ్యవహారం నారా లోకేష్ కనుసన్నలలోనే నిర్వహించారని చెప్పారు. ఒంగోలులోని మంత్రి అతిథి గృహంలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో జరిగిన అవకతవకలపై సిఐడి విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి అందులో 420, 408, 34, 35 వంటి సెక్షన్లు వేసిందన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో లింగమనేని ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, మాజీ మంత్రులు పి.నారాయణ, నారా లోకేష్ లబ్ధిదారులుగా ఉన్నారని ఆరోపించారు. ఎపి సిడిఆర్ఎ ఛైర్మన్‌గా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైస్ ఛైర్మన్‌గా మాజీ మంత్రి పి.నారాయణ ఉన్నారన్నారు. 97 కిలోమీటర్లు ఉన్న అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డును అప్పటి పాలకులు అష్ట వంకర్లు తిప్పారన్నారు. 1131 ఎకరాలు భూసేకరణ చేయాలని, ఇందుకు రూ.2100 కోట్లు పరిహారం చెల్లించాలని అంచనాలు రూపొందించారన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం అంతా లింగమనేని, నారాయణ విద్యా సంస్థలు, హెరిటేజ్ ఫుడ్స్ ఉన్న భూముల పరిధిలో జరిగేలా డిజైన్లు మార్చారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే రూ.6 వేల కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం అయ్యేదన్నారు. రాజధానిగా అమరావతి వస్తుందని తెలిసి అప్పటి పాలక పెద్దలు భూములు కొనుగోలు చేశారన్నారు. లింగమనేని గెస్ట్ హౌస్‌ను చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇచ్చారని, ఏసిబి కోర్టు ఈ గెస్ట్ హౌస్‌ను ఎటాచ్‌మెంట్ చేసిన విషయాన్ని మంత్రి సురేష్ గుర్తు చేశారు. ఈ గెస్ట్ హౌస్‌కు హెచ్‌ఆర్ఏ తీసుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. నారా లోకేష్‌కి ఏపి సిఐడి అధికారులు ఢిల్లీలో 41ఏ నోటీసులు ఇవ్వటాన్ని పాత్రికేయులు ప్రశ్నించగా మంత్రి ఆదిమూలపు సురేష్ స్పందిస్తూ ఇన్నర్ రింగ్ రోడ్డుపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పటానికి లోకేష్ రాష్ట్రంలో అందుబాటులో లేకపోవడంతో సిఐడి అధికారులు అక్కడకు వెళ్ళి నోటీసులు ఇచ్చారన్నారు. 41ఏ నోటీసులు ఇస్తే టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎందుకు ఉలిక్కిపడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఎలాంటి తప్పులూ చేయకపోతే కోర్టుల్లో క్వాష్ పిటీషన్లు, ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవటం ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేస్తే జాతీయ మీడియా సంస్థలు విజయవాడకు వచ్చి కథనాలు ప్రచురించేవి కదా అని మంత్రి తెలియజేశారు. నారా లోకేష్ జాతీయ మీడియా సంస్థల వద్దకు వెళ్ళి ఇంటర్వ్యూలు ఇస్తున్నారని తెలిపారు.

● 'మోత' మోగింది.!

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ కనిగిరి పట్టణంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి మోత మోగిద్దాం కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టారు. టిడిపి శ్రేణులు విజిల్స్ వేస్తూ, ప్లేట్స్ చప్పుడు చేస్తూ, డప్పులు మోగిస్తూ కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధులు మోత మోగేలా నిరసన తెలియజేశారు.

\- ప్రజాశక్తి, కనిగిరి

ప్రజల ఆరోగ్యానికి భద్రత: మేరుగ

మందులను అందజేస్తున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-భట్టిప్రోలు (వేమూరు)

అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు, ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. మండలంలోని చదలవాడలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ వైద్యశిబిరానికి పెద్దఎత్తున రోగులు హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అన్నిరకాల పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు. అనంతరం రోగులకు సురక్ష బ్యాగులు, ఫోల్డర్లు, మందులు మంత్రి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ▶ 3లో

అంగన్‌వాడీల ద్వారా రెట్టింపు సేవలు

ప్రజాశక్తి-పొదిలి

వైసిపి ప్రభుత్వంలో అంగన్‌వాడీల ద్వారా లబ్ధిదారులకు రెట్టింపు సేవలు అందుబాటులోకి వచ్చాయని సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి చెప్పారు. పొదిలి సెక్టార్-2 పరిధిలోని ఓబులక్కపల్లిలో శనివారం జరిగిన పోషణ మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పేరుతో లబ్ధిదారులకు పోషకాహారం అందిస్తున్నారన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు నందిగం సుస్మిత మాట్లాడుతూ మహిళ, శిశు సంక్షేమం పట్ల ఐసిడిఎస్ చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. స్థానికంగా ఉండే పోషకాలు తక్కువ ఖర్చుతో ఉంటాయన్నారు. పాలు, కోడిగుడ్లు, ఆకు కూరలు, చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవటానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇంటి ఆవరణలో సేంద్రియ ఎరువులతో పెంచే ఆకుకూరలు తీసుకోవటం ద్వారా రక్తహీనతను అధిగమించవచ్చని అన్నారు. వెంకటలక్ష్మి, నాగరాజు దంపతులు అందజేసిన చీరలను గర్భిణులకు అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో వెంకట సుబ్బారెడ్డి, సుస్మిత, వెంకట్, లక్ష్మిలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట్, నరసమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచి

నోటీసు

మాహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వారి కోర్టులో

GWOP No : 20/2023

(IN THE MATTER OF ALIENAITON OF PROPERTY BY GUARDIAN FOR THE MINORS SEELAM JAYA LAKSHMI MADHURI, AGED ABOUT 15 YEARS AND SEELAM JAYA SAI SURYA, AGED ABOUT 15 YEARS)

Between

శీలం వెంకటేశ్వర వరప్రసాద్ ...పిటిషనర్

మరియు

గోరంట్ల లక్ష్మణదాస్ ....రెస్పాండెంట్

జనరల్ నోటీసు

పై నెంబర్ గార్డియన్ ఓ.పిలో పిటిషనరు, మైనర్లు అయినటువంటి శీలం జయలక్ష్మి మాధురి,మరియు శీలం జయ సాయి సూర్యకి షెడ్యూలు దాఖలా ఆస్తిలో ఉన్నటువంటి ఒక్కొక్కరికి 1/3 rd వంతుని అమ్ముటకు పై కోర్టు వారి యొక్క అనుమతి కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటిషనరు గార్డియన్ ఓపి దాఖలు చేసి ఉన్నారు శీలం జయలక్ష్మి మాధురి మరియు శ్రీలం జయ సాయి సూర్య యొక్క ఒక్కొక్కరికి 1/3 rd వంతుని శీలం వెంకటేశ్వర వర ప్రసాద్ అమ్ముటకు ఎవరికైననూ ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట తేదీ 03.11.2023 న ఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని తమ యొక్క ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల పై కోర్టు వారు మీ పరోక్ష మున విచారించి తీర్మానించెదరు

షెడ్యూలు

Bapatla District, Addanki S.R.O, Addanki Mandal, Addanki Municipality area, North Addanki village Sy.No.1023 with assessment NO. 114700 4928, with old D.NO.35-138, new D.NO.35-221 (sri Nagar) R.C.C building, site bounded by:

East: Bazaar

South: Property of Chakirala Venkateswarlu

West:site of Shaik Vali saheb

North: house of Jalla Venkaiah

Within these boundaries 291 Sq.yards site, 764 Sq.feet constructed RCC building, 530 Sq.feet another RCC building with all fittings with electricity meter No.5002,641

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు

తేది : 29.09.2023 ఇట్లు

బండారు లక్ష్మీనారాయణ రావు

అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 148/2023

IN

O.S.No: 97/2023

కర్నాటి అయ్యపురెడ్డి ...పిటిషనర్/వాది

వర్సస్

కర్నాటి వెంకట సుబ్బారెడ్డి వగైరాలు ..రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

రెస్పాండెంట్స్ / ప్రతివాదుల చిరునామా

2వ రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా:

కర్నాటి రమణారెడ్డి, తండ్రి వెంకట సుబ్బారెడ్డి, పందిళ్లపల్లి గ్రామము, బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

3వ రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా:

కర్నాటి బాల వెంకట రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి, పందిళ్లపల్లి గ్రామము, బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 03-10-2023న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ: 30-09-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.

శ్రీ యం.రంగారెడ్డి.

పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ విశాఖపట్టణ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 527/2018 in O.S. 108/2011

సదరు:

M/s. నిపుణ కన్‌స్ట్రక్షన్స్ తరుపున పార్టనర్ అయిన **శ్రీ యస్.వి. సత్యనారాయణ రాజు** ...పిటీషనరు/వాది

మరియు

మాకెన అచ్యుతరామయ్య పాత్రుడు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To

R-18: దాట్ల రామకృష్ణ రాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, సా॥గ్రా॥ డోర్ నెం. 50-121-14, బాలాజి హిల్స్, బాలయ్యశాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-13.

R-20: జి. శ్రీనివాస్, S/o. జి.వి. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 50-24-8/7, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-13.

R-21: రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజు బహుదూర్, S/o. లేటు కుమార వెంకట కృష్ణరాజు బహుదూర్, ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, బ్లాక్-ఏ, కె.యస్.ఆర్. గార్డెన్ వేలీ, మద్రిపాలెం, విశాఖపట్నం-18.

R-23: శ్రీమతి రాజ కలిదిండి శ్యామల, W/o. రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహా రాజ బహుదూర్, డోర్ నెం.10-103, మొగల్తూరు కోట, పశ్చిమ గోదావరి జిల్లా,

R-25: దాట్ల సుబ్బరాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, ప్లాట్ నెం.211, సి-బ్లాక్, వైశాఖి రెసిడెన్సీ, ఫేకర్ లే-అవుట్,వాల్తేర్ వార్డు, విశాఖ-13

R-36: తేతలి శ్రీధర్, S/o. లేటు వెంకట అప్పారావు, హౌస్ నెం.8-158/A, మనగనూర్ డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

R-37: తూమ రమేష్ దాస్, S/o. లేటు టి.జి. కృష్ణదాస్, LIG-76, 2వ అంతస్థు, హెచ్.బి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం.

నోటీసు

పై నెంబరు గల I.A. 527/2018 in O.S.108/2011 నందు మీరు రెస్పాండెంట్లు/ప్రతివాదులు 18, 20, 21, 23, 25, 36 మరియు 37 అయి యున్నారు. సదరు I.A. 527/2018 **తేది.21-11-2023**న మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగాగాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో **తేది.21-11-2023**న **ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని పక్షంలో పైనెంబరు గల I.A. ను మీ పరోక్షమందు తీర్మానించెదరని మీకు తెలియజేయడమైనది.

V.V. RAVI PRASAD & J.V. RAMAKRISHNA

Advocates

45-57-3/B, Narasimhanagar, Visakhapatnam.

మహారాజశ్రీ విశాఖపట్టణ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 526/2018 in O.S. 108/2011

సదరు:

M/s. నిపుణ కన్‌స్ట్రక్షన్స్ తరుపున పార్టనర్ అయిన **శ్రీ యస్.వి. సత్యనారాయణ రాజు** ...పిటీషనరు/వాది

మరియు

మాకెన అచ్యుతరామయ్య పాత్రుడు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To

R-18: దాట్ల రామకృష్ణ రాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, సా॥గ్రా॥ డోర్ నెం. 50-121-14, బాలాజి హిల్స్, బాలయ్యశాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-13.

R-20: జి. శ్రీనివాస్, S/o. జి.వి. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 50-24-8/7, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-13.

R-21: రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజు బహుదూర్, S/o. లేటు కుమార వెంకట కృష్ణరాజు బహుదూర్, ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, బ్లాక్-ఏ, కె.యస్.ఆర్. గార్డెన్ వేలీ, మద్రిపాలెం, విశాఖపట్నం-18.

R-23: శ్రీమతి రాజ కలిదిండి శ్యామల, W/o. రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహా రాజ బహుదూర్, డోర్ నెం.10-103, మొగల్తూరు కోట, పశ్చిమ గోదావరి జిల్లా,

R-25: దాట్ల సుబ్బరాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, ప్లాట్ నెం.211, సి-బ్లాక్, వైశాఖి రెసిడెన్సీ, ఫేకర్ లే-అవుట్,వాల్తేర్ వార్డు, విశాఖ-13

R-36: తేతలి శ్రీధర్, S/o. లేటు వెంకట అప్పారావు, హౌస్ నెం.8-158/A, మనగనూర్ డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

R-37: తూమ రమేష్ దాస్, S/o. లేటు టి.జి. కృష్ణదాస్, LIG-76, 2వ అంతస్థు, హెచ్.బి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం.

నోటీసు

పై నెంబరు గల I.A. 526/2018 in O.S.108/2011 నందు మీరు రెస్పాండెంట్లు/ప్రతివాదులు 18, 20, 21, 23, 25, 36 మరియు 37 అయి యున్నారు. సదరు I.A. 526/2018 **తేది.21-11-2023**న మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగాగాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో **తేది.21-11-2023**న **ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని పక్షంలో పైనెంబరు గల I.A. ను మీ పరోక్షమందు తీర్మానించెదరని మీకు తెలియజేయడమైనది.

V.V. RAVI PRASAD & J.V. RAMAKRISHNA

Advocates

45-57-3/B, Narasimhanagar, Visakhapatnam.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.No : 407/2022

కడప లక్ష్మమ్మ ..వాది

వర్సస్

గొంటు వెంకట లక్ష్మమ్మ వగైరాలు .. ప్రతివాదులు

To.

5వ ప్రతివాది చిరునామా :

గొంటు రమాదేవి భర్త లేట్ నారాయణ రెడ్డి, పందుల దొడ్డి బజారు, DRR అపార్ట్‌మెంట్ ఎదురుగా, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 05-10-2023న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ: 30-09-2023 ఇట్లు

శ్రీ పి. యన్.శేషశయనా రెడ్డి.

శ్రీ యం.రంగారెడ్డి.

అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 482/2019

షేక్ మీరాన్ సాహెబ్ .. వాది

ఎదిరి

గంగాపోగు క్రీస్తుదాసు ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

గంగాపోగు క్రీస్తుదాసు తండ్రి డేవిడ్, సర్వే ఆఫ్ ఇండియా నందు ఉద్యోగం, సర్జాపూర్ రోడ్డు, కోరమంగళ, బెంగళూరు - 34

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది:06-10-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు వున్న ట్లయితే తెలుపుకునేది. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మాణించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 29-09-2023 ఇట్లు

శివపురం విజయ భాస్కరరావు,

అడ్వకేట్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం. 9866391691

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 97/2023

కర్నాటి అయ్యపురెడ్డి ..వాది

వర్సస్

కర్నాటి వెంకట సుబ్బారెడ్డి వగైరాలు ..ప్రతివాదులు

To.

ప్రతివాదుల చిరునామా

2వ ప్రతివాది చిరునామా :

కర్నాటి రమణారెడ్డి, తండ్రి వెంకట సుబ్బారెడ్డి, పందిళ్లపల్లి గ్రామము, బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

3వ ప్రతివాది చిరునామా:

కర్నాటి బాల వెంకట రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి, పందిళ్లపల్లి గ్రామము, బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 03-10-2023న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ: 30-09-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.

శ్రీ యం.రంగారెడ్డి.

అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No :210/2020

చేగిరెడ్డి సుబ్బలక్ష్మమ్మ ..వాది

వర్సస్

బోగిశెట్టి వెంకటేశ్వర్లు ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

బోగిశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి చిన్నయ్య, సాయిబాబా గుడి వెనుక వైపు, కూరగాయల మార్కెట్ దగ్గర, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 03-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయం గా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మా నించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 30-09-2023 ఇట్లు

శ్రీ పి. యన్. శేషశయనారెడ్డి.

శ్రీ యం. రంగారెడ్డి.

అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No :136/2021

దర్శి వెంకటేశ్వర్లు ....వాది

ఎదిరి

మంచికంటి వెంకట రంగసుబ్బరాయుడు ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు అలియాస్ రాయుడు, తండ్రి శ్రీనివాసరావు, C/o వాసవి కాంప్లెక్స్, బేస్తవారిపేట గ్రామము, బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది మీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది:04-10-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు వున్న ట్లయితే తెలుపుకునేది. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మాణించబడునని ఇందుమూలముగా తెలుపడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 29-09-2023 ఇట్లు

శివపురం విజయ భాస్కరరావు,

అడ్వకేట్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం : 9866391691

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 58/2023

పిక్కిలి రంగస్వామి ..వాది

వర్సస్

పిక్కిలి నరసింహులు .. ప్రతివాది

To.

ప్రతివాది చిరునామా

పిక్కిలి నరసింహులు తండ్రి రంగనాయకులు, సంగపేట గ్రామము, రాచర్ల మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 03-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయం గా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ 30-09-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.

శ్రీ యం.రంగారెడ్డి.

అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 538/2021

ఆవుల కృష్ణారెడ్డి ..వాది

వర్సస్

మొక్కగుండం అంకయ్య .. ప్రతివాది

To.

ప్రతివాది చిరునామా

మొక్కగుండం అంకయ్య తండ్రి కాశయ్య, బేస్తవారిపేట గ్రామము, బేస్తవారిపేట మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 04-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయం గా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 30-09-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.

శ్రీ యం.రంగారెడ్డి.

అడ్వకేట్స్, గిద్దలూరు.

ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాదా...!

- కౌన్సిల్లో టిడిపి కౌన్సిలర్ల ఆందోళన...!
- వివక్ష రాజకీయం చేయొద్దు...
- అవసరమైతే రాజీనామా చేస్తాం...!
- దమ్ముంటే తమ వార్డుల్లో గెలవగలరా...!

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో అధికార వైసిపి వార్డుల్లో ఓ విధంగా... ప్రతిపక్ష టిడిపి వార్డుల్లో మరో విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తోందని, పాలకుల కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందని ప్రతిపక్ష టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య ఆరోపించారు. గత కొంత కాలంగా ఇదే తంతు జరుగుతోందని, కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేదన్నారు. తమ వార్డుల్లో తాము ప్రజా ప్రతినిధులుగా యంత్రాంగం భావించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివక్ష రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. తమ వార్డుల్లో రాజకీయం చేయాలనుకుంటే తాము రాజీనామా చేస్తామని... ఆ వార్డుల్లో వైసిపి గెలిచే దమ్ముందా అని ప్రశ్నించారు. శనివారం స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ అధ్యక్షతన మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 33వ వార్డు, 2వ వార్డులకు చెందిన టిడిపి కౌన్సిలర్లు నాలి కొండయ్య, పిన్నిక ఆదిలక్ష్మిలు కొంత సేపు ఆందోళనకు

ఆందోళనకు దిగిన టిడిపి కౌన్సిలర్లు

దిగారు. తమ వార్డులో సక్రమంగా పనులు జరగడం లేదన్నారు. ఏ పని జరుగుతుందో లేదో తమకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. టిడిపి కౌన్సిలర్లకు సరైన గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు. ఇలాగే కొనసాగిస్తే వైసిపి వార్డుల్లో ఎంతమేర పనులు జరుగుతున్నాయి... ఎంతమేర దోపిడీ జరుగుతోందో తమవద్ద చిట్టా ఉందని హెచ్చరించారు. అవసరమైతే అవినీతిని బయటపెడతామన్నారు. తమ వార్డుల్లో ప్రజల అవసరాలు తీర్చే విధంగా పాలకులు, అధికార యంత్రాంగం పనిచేయాలని గట్టిగా మాట్లాడారు. వచ్చే సమావేశంలో ఇదే అంశం పునరావృత్తం కాకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ కలుగజేసుకుని... గతంలో జరిగిన తప్పిదాలు ఇకపై జరగవని భరోసా ఇచ్చారు. కమిషనర్ బిఎస్ గిరికుమార్‌ను ఈ విధంగా జరగకుండా అందరు కౌన్సిలర్లు సమానమే అన్నట్లుగా... అధికారులు, సిబ్బంది వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత మీదేనని చైర్మన్ చిర్లంచెర్ల ఆదేశించారు.

'సుందర మార్కాపురం'లా తీర్చిదిద్దుతాం... మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల

మార్కాపురం మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ కౌన్సిల్ సమావేశంలో వెల్లడించారు. గత 50 ఏళ్లుగా మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ శిధిలావస్థలో ఉందన్నారు. కూరగాయల మార్కెట్ స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. పూలు, పండ్ల మార్కెట్, జంతువధశాల కూడా రుణ సౌకర్యంతో నిర్మిస్తామన్నారు. మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డిల సహకారంతో ఈ పనులు చేస్తున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీలోని మార్కాపురం చెరువుకు గుండ్లకమ్మ నది నుంచి నీటిని అందించే సప్లయ్ ఛానల్ అభివృద్ధి రూ. 1.26 కోట్ల వ్యయంతో జరుగుతోందన్నారు. సప్లయ్ ఛానల్‌కు ఓ వైపు వాకింగ్ ట్రాక్‌లా రోడ్డును నిర్మిస్తామన్నారు సమీప గృహాల వారు చెత్తను కాలువలో వేయకుండా జాలీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మొత్తానికి సుందర మార్కాపురంగా తీర్చి దిద్దుతామని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ గిరికుమార్, డిఇ షేక్ సుభానీ, ఏఇ పి.ఆదినారాయణ, మేనేజర్ సిహెచ్ శ్రీనివాసన్, టిపిఎస్ శ్రీనివాస్, ఆర్ఒ బి.రంగారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, జూనియర్ అసిస్టెంట్ జంషీర్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి పర్చూరు

బాలికను లైంగికంగా వేధించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై చెంచు ప్రసాద్ తెలిపారు. మండలంలోని ఒక గ్రామంలో ఏడేళ్ల బాలికను అదే గ్రామానికి చెందిన 65 ఏళ్ల వ్యక్తి ఇంట్లోకి తీసుకువెళ్లి అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. విచారణ చేపట్టిన ఎస్ఐ చెంచు ప్రసాదు బాధితురాలుని వైద్య పరీక్ష నిమిత్తం ఆసుపత్రికి పంపారు. వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం అరెస్టు చేసినట్లు వివరించారు. స్థానిక కోర్టులో హాజరు పరచగా రెండు వారాలు రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు నిందితుడిని ఒంగోలు జైలుకు తరలిస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగ చోరీ

ప్రజాశక్తి-పర్చూరు

నల్లమడ వాగుపై ఉన్న జగన్‌మోహన్ ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగ చోరీ జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని రాగి తీగను దొంగిలించారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న ఆయిల్ పూర్తిగా కారిపోయింది. ఈ పథకం పరిధిలో పర్చూరు మండలంలోని గొల్లపాలెం, భూషాయిపాలెం, కొత్తపాలెం, చెరుకూరు, గుంటూరు జిల్లాలోని కొండపాటూరు, గార్లపాడు గ్రామాలకు చెందిన 2800 యకరాల ఆయకట్టు ఉంది. ఈ విషయాన్ని రైతులు విద్యుత్ ఏ.ఇ రమేష్ దష్టికి తీసుకువెళ్ళారు. ఆ పథకం ఐ.డి.సి పరిధిలో ఉన్నందున ఆశాఖ ద్వారా మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. నివేదిక తెప్పించుకొని పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఎఇ వివరించారు.

అక్రమంగా మద్యం అమ్మినా, ఉంచినా కఠిన చర్యలు

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం సర్కిల్ పరిధిలోని కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాలలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజేష్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం సర్కిల్ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహించినట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

సీఐ రాజేష్ కుమార్

వాహనదారులతో మాట్లాడుతూన్న ఎస్సై కోటయ్య

'నో యాక్సిడెంట్ డే' కార్యక్రమం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని పలు రహదారుల్లో ఎస్సై జి కోటయ్య శనివారం 'నో యాక్సిడెంట్ డే' కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి.కోటయ్య మాట్లాడుతూ ఎస్పీ మల్లికాగర్గ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో ఎక్కడా ప్రమాదం అనేది జరగకూడదనినే ప్రధాన లక్ష్యమని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ అన్నీ పాటిస్తూ హెల్మెట్ ధరించి నిబంధనలు పాటించే వారికి గులాబీ పువ్వుతో వారిని అభినందిస్తున్నానమని తెలిపారు. ఎవరైతే నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో వారికి అపరాధ రుసుము ఉంటుందని ఎస్సై అన్నారు.

ఖరీఫ్ సాగు 50 శాతం..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. సజ్జ 4,076 హెక్టార్లు, మొక్కజొన్న 2,828 హెక్టార్లు, మినుము 424 హెక్టార్లు, ఆముదం 1229 హెక్టార్లు, పత్తి 16,284 హెక్టార్లు, కూరగాయలు, ఉద్యావనపంటలు 7,775 హెక్టార్లలో సాగయ్యాయి. వర్షాలు సకాలంలో పడనందున 8 రకాల పంటల సాగు అసలు జరగలేదు. ఒక్క ఎకరంలోనూ సాగుచేయని పంటలూ ఉన్నాయి. ప్రస్తుతం రబీ సీజను రావడంతో సాగర్ ఆయకట్టులో సాధారణంగా నాట్లు వేసే సీజన్. వరికి విరామం ప్రకటించారు. సాగర్ ఆయకట్టులో ఏ తరహా పంటలు వేసుకోవాలనేదీ వ్యవసాయశాఖ రైతులకు సూచించాల్సిన అవసరం ఉంది. చాలా చోట్ల అవగాహన లేక నీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఏదేమైనా వ్యవసాయశాఖ సాగర్ ఆయకట్టులో సాగుచేసే పంటలపై కార్యాచరణ ప్రణాళిక కీలకంగా మారింది.

మొర్రి పిచ్చయను సన్మానిస్తున్న దృశ్యం

హిందీ దినోత్సవ వారోత్సవాలు

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని స్థానిక జీవిత బీమా సంస్థ బ్రాంచ్ మేనేజర్ సంపత్‌కుమార్ అధ్యక్షతన హిందీ దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలి, కొండపల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన రాజభాష హిందీ గురించి, హిందీ భాష ప్రత్యేకతలను గురించి జీవిత బీమా సంస్థ ఉద్యోగులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థలోని సిబ్బందికి పాటల పోటీలు, హిందీ అంత్యాక్షరి, వకత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యను శాలువ, మెమోంటోతో సత్కరించారు. కార్యక్రమంలో జీవిత బీమా సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫారం-7 అక్రమ దరఖాస్తుదారులపై కేసు

(మొదటిపేజీ తరువాయి)

జరుపుతున్న విచారణ కూడా పక్కదారి పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి కోర్టును ఆశ్రయించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్దంగా పర్చూరులో జరుగుతున్న అక్రమాలపై రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు జరిపే విచారణ కారణంగా తాము ఇబ్బందులు పడతామని గ్రహించిన ఎన్నికల అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగారు.

పర్చూరులో ఫారం-7 దరఖాస్తులపై బృందాలుగా విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులకు సదరు విచారణలో ఫారం 7 దరఖాస్తులన్నీ లోపభూయిష్టంగా, అక్రమ పద్ధతిలో దాఖలు చేసినట్లుగా గుర్తించారు. అర్హులుగా ఉన్నవారి ఓట్లు కూడా తొలగించాలని దరఖాస్తులు చేసినట్లు తేలింది. పర్చూరు నియోజకవర్గంలో 124 మంది సదరు ఓటర్ల ప్రమేయం లేకుండా ఒక్కొక్కరు 20కి పైగా ఫారం-7 దరఖాస్తులు ఇచ్చారు. అన్నంబొట్లవారిపాలెంకు చెందిన గోరంట్ల శివకుమారి పేరుతో అత్యధికంగా 291 ఫారం-7 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం ఫారం-7 దరఖాస్తులపై జరుగుతున్న విచారణలో తేలిన అంశాల ఆధారంగా పర్చూరు ఎన్నికల అధికారి వెంకట నారాయణ చేసిన ఫిర్యాదు మేరకు 12 మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు యద్దనపూడి మండలానికి చెందిన టి.హనుమంతరావు, వి.అంకినీడు, రావి పృథ్వీరాజ్, ఆర్.వీరరాఘవయ్య, కె.లక్ష్మయ్య, ఎమ్.రత్నరాజు, పర్చూరు మండలం బోడవాడకు చెందిన కె.ఐజక్‌బాబు, ఇంకొల్లుకు చెందిన ఇస్తర్ల శ్రీనివాసరావు, బండి వీరాంజనేయులు, చినగంజాంకు చెందిన వంకాయలపాటి వెంకటేశ్వరరావు, మార్టూరు చెందిన కొనగంచి శ్రీనివాసరావు, దాసం అంజయ్యపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఫారం-7 దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు వరుస విచారణలు జరుగుతున్న క్రమంలో నిబంధనలకు విరుద్దంగా, అక్రమ పద్దతిలో ఫారం-7 దరఖాస్తులు చేసిన వారందరిపై పోలీసు కేసులు తప్పవని తెలుస్తోంది. నేతల మాటలు నమ్మి తమ గ్రామాల్లో ఓట్ల తొలగింపు కోసం భారీగా ఫారం-7 ధరఖాస్తులు చేసిన వారు ఈ కేసుల నుంచి ఎలా బయటపడాలో అర్థం కాక అధికార పార్టీ నేతల చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది.

ప్రజల ఆరోగ్యానికి భద్రత : మేరుగ

(మొదటిపేజీ తరువాయి)

సభలో ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు రకరకాల పథకాలు ఏర్పాటు చేశారన్నారు. మహిళలకు, విద్యార్థులకు, వ్యవసాయ రంగంలోని రైతులకు అనేక రకాల పథకాలు ఏర్పాటు చేసి వారి అభివద్ధికి కషి చేస్తున్నారన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాల ద్వారా నేరుగా వారికి ఖాతాలోని నగదు జమయ్యే విధంగా చర్యలు తీసుకోవడం దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలోనే అమలు జరుగుతుందని కొనియాడారు. ప్రతి మండలానికి ఆరోగ్య కేంద్రంతో పాటు 14 వైద్య సేవలు కూడా అందుతున్నప్పటికీ నిత్యం పొలం పనులకు వెళ్లి వైద్యశాలను వినియోగించుకోలేని వారికి ఆరోగ్య సురక్ష పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లమాటి మోహన్‌రావు, జడ్పీటిసి గాజుల హేమలత, వేమూరు మార్కెటింగ్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, పిఎసిఎస్ చైర్మన్ గాజుల భాను ప్రకాష్, వైద్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిజాయతీ చాటిన సన్నమూరు వాలంటీర్లు

ప్రజాశక్తి-కొండపి

మర్రిపూడి మండలం సన్నమూరు గ్రామానికి చెందిన వాలంటీర్లు కొమ్మ బ్రహ్మయ్య, సజ్జలదిన్నె సుబ్బారావు అనే యువకులు ఒంగోలు పోయి కొండపికి వస్తున్న క్రమంలో సంతనూతలపాడు మండలం మద్దులూరు సమీపంలో ఒక మొబైల్ దొరికింది. ఆ మొబైల్‌ను వాలంటీర్లు నిజాయితీగా కొండపి పోలీసు స్టేషన్ నందు ఎస్ఐ వై.వి రమణయ్యకు ఇచ్చారు. వెంటనే ఆ ఫోన్ ప్రభుత్వ డాక్టర్ ఫోన్‌గా గుర్తించి వారిని పిలించి వారికి మొబైల్ అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వై.వి రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇలాంటి నిజాయితీగా ఉండే వారు వందలో పది మంది మాత్రమే ఉంటారని వాలంటీర్లను అభినందించారు. ఫోన్ తీసుకున్న డాక్టర్ కుటుంబసభ్యులు వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దొరికిన సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న వాలంటీర్లు

పథకాలపై అవగాహన కల్పిస్తున్న డిపిఎం సుబ్బారావు

పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని డిఆర్డిఎ హెచ్ఆర్ డిపిఎం, బాపట్ల క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ ఉసురుపాటి సుబ్బారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ హాలు నందు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో గ్రామ సంఘాల అధ్యక్షులు, విఓఎలకు సమస్థాగనిర్మాణం, ఆర్థిక పరిపాలనపై శనివారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ, మండల సమాఖ్యలను స్వయం ఆధారితంగా, సుస్థిరంగా చేయడానికి కావలసిన బలమైన ఆర్థిక విధానాలు రూపకల్పనపై సరైన దృష్టి అవసరం అన్నారు. సహాయక సంఘాలు, వాటి సమాఖ్యలు ఆర్థికంగా, స్వతంత్రంగా, సుస్థిరంగా ఉండాలని అన్నారు. కమ్యూనిటీ ఆధారిత సంస్థలు (సీబీఓ) ఎక్కువ జవాబుదారీతనంతో పనిచేయడానికి పటిష్టమైన విధానాలు, నియంత్రణావ్యవస్థల నిర్మాణంపై నిశితమైన దృష్టి అవసరమని అన్నారు. సభ్యులకు అందించే ప్రత్యక్ష, పరోక్ష సేవలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎపిఎం శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల క్రమంతప్పకుండా నెలవారీ సమావేశాలు జరుపుకోని సూచించారు. పొదుపులు, అప్పుల లావేదేవీలు జరుపుకోవాలని అన్నారు. ప్రభుత్వ పదకాలపై ప్రతిఒక్కరూ అవగాహనకలిగి ఉండాలని అన్నారు. జీవనోపాదుల అవసరాల నిమిత్తం ఋణం పొందేటప్పుడు ముందుగా వారి పొదుపులు, స్త్రినిది ఉన్నతి, సిఐఎఫ్ విఆర్ఎఫ్ కమ్యూనిటీ ఫండ్స్ వినియోగించిన తరవాతే సుక్ష్మ రుణప్రణాలిక ద్వారా బ్యాంకు రుణాలకు వెళ్ళాలని అన్నారు. అప్పుడే ఆర్థిక బద్రత చేకూరుతుందని అన్నారు. వడ్డీ నియంత్రణ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో డిఆర్డి, ఎఎల్సి కె గాంధీ, సిసిలు ఎస్ పూర్ణచంద్రరావు, కె శివకోటేశ్వరరావు, సోమేశ్వరి పాల్గొన్నారు.

సిపిఆర్‌పై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న డాక్టర్ ఐ బాబురావు

సిపిఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

ప్రజాశక్తి - చీరాల

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఎఆర్ఎం ఉన్నత పాఠశాలలో గుండె జబ్బులపై, సీపీఆర్ విధానంపై విద్యార్థులకు డాక్టర్ ఐ బాబురావు శనివారం అవగాహన కల్పించారు. వయసుతో నిమిత్తం లేకుండా గుండె సంబంధిత మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. హృదయ శ్వాసకోశ పునరుజ్జీవ చర్య (సీపీఆర్) ద్వారా తక్షణ ఉపశమనం కలిగింవచ్చని తెలిపారు. ఈ విధానాన్ని ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. కార్డియాక్ అరెస్ట్ సమస్య ఉత్పన్నమైనప్పుడు సీపీఆర్ చికిత్స చేస్తే ప్రాణం కాపాడవచ్చని అన్నారు. మారిన ఆహార అలవాట్లు, జీవన విధానంలో వయసుతో సంబంధం లేకుండా గుండె సమస్యతో ఉన్నట్టుండి కుప్పకూలి పోతున్నారని అన్నారు. అలాంటి సమయంలో వాళ్లను కాపాడేందుకు ఒకే ఒక్క పరిష్కారం సీపీఆర్ అన్నారు. ఈ పద్ధతిలో గుండె లయను సాధారణ స్థాయికి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఛాతి ఎడమ భాగంపై చేతులతో ఒత్తిడి పెంచి కృత్రిమ శ్వాస అందించడం ద్వారా కాపాడవచ్చని అన్నారు. సమతుల ఆహారం, వ్యాయామం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ నడకతో మొదలై యోగా, ఆట, పాటలు ద్వారా జీవనశైలిలో మార్పు వస్తే గుండె జబ్బులు, పక్షపాతం, బిపి, షుగర్ జబ్బులు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం బి సాల్మన్, ఎరిచర్ల గాంధీ, పవని భానుచంద్రమూర్తి, విజయలక్ష్మి, సుశీల, ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

ఆకుముడత, నాము తెగులుతో రైతుల్లో కలవరం

తెగులుతోఉన్న వరిపైరు

పురుగుమందుల కోసం ఎరువుల దుకాణంలో రైతులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మారిన వాతావరణ పరిస్థితులతో సాగు చేసిన వరి పంటకు ఆకుముడత, నాము తెగులుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లు పూర్తి చేసుకుని సుమారు నెల రోజులు కావస్తుంది. రైతులంతా పంట పొలంలో కలుపులు తీసి ఎరువులు చిమ్ముకునే దశలో ఉండగా ఒకసారిగా వాతావరణంలో మార్పులు వచ్చాయి. ముదురు, లేత పైరుతో సంబంధం లేకుండా పురుగు ఏర్పడింది. ఆకు ముడతతో నాము తెగులుగా మారింది. దీంతో రైతులంతా అప్పులు చేసి సొమ్ము చేత పట్టుకుని ఎరువుల దుకాణాల వైపు పరుగులు తీస్తున్నారు. అందరికీ ఒకేసారి పురుగుమందులు పిచికారి చేయాల్సి రావడంతో మందు చల్లే కూలీలు సమయానికి దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో సుమారు 15వేల ఎకరాలలో ఈ ఏడాది వరి పంట సాగు చేశారు. దీనిలో అధిక శాతం బిపిటి వరి వంగడాన్ని సాగు చేయడం వలన ఏమాత్రం వాతావరణంలో మార్పులు వచ్చినా తక్షణమే తెగుళ్ల బారికి గురవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో అధిక శాతం రైతులు నాన్ బీపీటీ వరి వంగడాన్ని సాగు చేసేవారు. ఆ పంటకు తెగుళ్ల బెడద తక్కువగా ఉండటమే కాక కోత సమయంలో చిన్నచిన్న వర్షాలకు కూడా పైరు నేలవాలకుండా నిలబడే ఉండేది. కానీ రైతుకు అధిక ఖర్చులే కాకుండా గిట్టుబాటు ధరలు దక్కకపోవడంతో ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు బిపిటి 5204 వరి వంగడంపై మక్కువ చూపారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం సంక్రమించిన ఆకుముడత, నామ తెగులుకు గాను ఎకరాకు రూ.2నుండి రూ.3వేల వరకు అదనపు ఖర్చు అవుతుందని చెబుతున్నారు. వ్యాపారస్తులు కూడా దానికి తగిన మందులు ఇస్తున్నారో లేదో చూసుకోకుండానే రైతులు వారికున్న ఆందోళనతో ఇచ్చిన మందులనే కొనుగోలు చేసి పిచికారి చేయటం వలన కొన్ని ప్రాంతాల్లో పురుగు కూడా చావటం లేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి సంక్రమించిన ఈ తెగుళ్ళకు కనీసం వ్యవసాయ అధికారులు కూడా రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే వైఎస్ఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు కూడా నామమాత్రంగానే మిగిలిపోయాయి. ఇలాంటి ఆపత్కాల సమయంలో రైతులకు వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల ద్వారా తగిన సలహాలు సూచనలతో పాటు రాయితీపై మందులు అందించాలని రైతులు కోరుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని ప్రైవేటు వ్యాపారస్తులు పురుగుమందులను ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి అన్ని ప్రాంతాల్లో సంక్రమించిన ఆకుముడత, నాముతెగులకు అవసరమైన సలహాలు సూచనలు అందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

కుందేరు పూడ్చితే మురుగునీరు పారేదెలా?

- అధికారులు నేతల మెప్పుకోసం పనిచేయొద్దు
- ప్రజాప్రయోజనాలు కాపాడండి
- కోర్టు తీర్పులను ఉల్లంఘించి జైలుపాలు కావద్దు
- ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజశక్తి - చీరాల

మురుగు నీరు పారదలకు ఉన్న ఏకైక కాలువ కుందేరును అభివృద్ధి పేరుతో అధికారులు ఎలా పూడ్చేస్తారని ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం ప్రశ్నంచారు. స్థానిక మసీదు సెంటర్లోని ప్రజావేదిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. అధికారులు ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలి తప్ప పాలకుల మెప్పుకోసం కాదని అన్నారు. కుందేరు అభివృద్ధికి అధికారులు చేపడుతున్న చర్యలు కంటి తుడుపు చర్యలేనని అన్నారు. నీటిలో మట్టిని తీయకుండా పారుదల సాధ్యం కాదని అన్నారు. ప్రజల మేలుకోరి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. కేవలం రూ.12లక్షలతో కాంట్రాక్టర్ల బాగు కోసం కుందేరులో చెట్లు, జమ్మూ తొలగిస్తున్నారని అన్నారు. కుందేరులో నీటి పారుదల జరగాలంటే 8అడుగుల లోతు తవ్వి బురద మట్టిని బయటకు తోడేయ్యాలని అన్నారు. కుందేరు నీరు సముద్రంలో కలిసేందుకు వీలుగా కాలవలలోకి కనెక్షన్ ఇవ్వాలని అన్నారు. కుందేరులో ఆక్రమణలు తొలగించి నీటి పారుదల సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణ డ్రైనేజీ మొత్తం కుందేరుకి అనుసంధానం చేస్తూ కుందేరులో అక్రమ కట్టడాలను తొలగించక పోతే నీటి పారుదల ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కుందేరులో నీటిపారుదలకు అవసరమైన పరిధి నిర్ణయించి రెండువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మించాలని కోరారు. కుందేరుపై ఉన్న సప్టాలను నాలుగు లైన్ల బ్రిడ్జిలుగా కుందేరు వెడల్పు ఉన్నంతవరకు నిర్మించాలన్నారు. కుందేరుకు ఇరువైపులా మిగులు భూములను పేదలకు ఇండ్ల స్థలాలు, సాగు భూములకు ఇవ్వాలని కోరారు. కుందేరు ఆనుకొని ఉన్న నిషేధిత డైయంగులను తొలగించాలని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ క్రింద అండర్ టెన్నల్ (సైఫన్) నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ, టి లక్ష్మి ప్రసాద్, ఎల్ జయరాజు, చేనేత నాయకులు శీలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కుల రాజకీయాలను హర్షించరు

- అమర్నాధ్ కుటుంబానికి ప్రభుత్వ తక్షణ సాయం
- బెదిరింపుల ఫిర్యాదుపై పూర్తి విచారణ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి మోపిదేవి

ప్రజాశక్తి - రేపల్లె

కుల రాజకీయాలను ప్రజలు హర్షించరని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. తన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ చర్యలను ఖండించారు. చెరుకుపల్లి మండలం పుప్పాలవారిపాలెంలో జరిగిన అమర్నాథ్ గౌడ్ హత్య దుర్మార్గమన్నారు. ఈ కేసులో నిందితులను 24గంటల్లో అరెస్టు చేసినట్లు గుర్తు చేశారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం, పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అమర్నాథ్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుందని అన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సహకారాన్ని అందించామన్నారు. అమర్నాథ్ తల్లికి అంగన్వాడి ఉద్యోగం ఇచ్చామన్నారు. ప్రభుత్వం పట్టించుకోలేదని మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఇటీవల బెయిలుపై బయటకు వచ్చిన నిందితుడు వెంకటరెడ్డి వినాయక నిమజ్జన సంబరాల్లో పాల్గొన్నాడని ఒక పత్రికలో కథనాలు రావడం దురదృష్టకరమన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా వార్తలు రాయటం సమంజసం కాదన్నారు. వాస్తవానికి వెంకటేశ్వరరెడ్డి గత సంవత్సరం జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నాడని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గంలో లేకుండా అప్పుడప్పుడు వస్తు కుల రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. చిన్నారి అమర్నాథ్ హత్యను కులానికి పూసి రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూడటం అవివేకం అన్నారు. తన సొంత పార్టీ కౌన్సిలర్ హత్య జరిగితే ఏ మాత్రం స్పందించారాని ప్రశ్నించారు. కనీసం కుటుంభ సభ్యులను కూడా పరామర్శించే తీరిక లేకుండా ఉన్నారని ఆరోపించారు. అమర్నాధ్ కుటుంభ సభ్యులను ఆదుకునే విషయంలో గాని, నిందితులను విచారించే విషయంలోగాని ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం బాధితుల పక్షాన ఉందని చెప్పారు. వైసీపీ కుల రాజకీయలను ప్రోత్సహించదని అన్నారు. ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అమర్నాధ్ కుటుంభ సభ్యులను నిందితుడు వెంకటేశ్వరరెడ్డి బెదిరించాడని ఇచ్చిన ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని తెలిపారు. నిందితుడు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో జడ్జి రెహానా

పరిశుభ్రత.. అందరి బాధ్యత

ప్రజశక్తి - చీరాల

పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవటం అందరి బాధ్యతని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రెహానా అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం శుభ్రపరిచారు. న్యాయవాదులుతో కలసి ఆమె కోర్టు ప్రాంగణంలో చీపురు పట్టి పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఏజిపి హరికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఏలూరి ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నేడు మార్టూరులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం తెలిపారు. స్థానిక జెడ్పి హై స్కూల్ ఆవరణలో వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

ప్రజాశక్తి
5
ఆదివారం 1 అక్టోబర్ 2023

అవగాహన ర్యాలీలో పాల్గొన్న మహమ్మద్ ఉస్మాని

స్వచ్ఛందంగా శ్రమదానం చేద్దాం

ప్రజాశక్తి-మద్దిపాడు

పరిశుభ్రత కోసం స్వచ్ఛందంగా ఒక గంట శ్రమదానం చేద్దామని సెజ్ స్పెసిఫైడ్, ఆథరైజ్డ్ ఆఫీసర్ అస్లం మహమ్మద్ ఉస్మాని కోరారు. స్వచ్ఛతా హీసేవ నినాదంతో కస్టమ్స్ ఆఫీస్ అధికారులు శనివారం సెజ్ గేటు నుండి ఏపీఐఐసీ గ్రోత్ సెంటర్ ముఖ ద్వారం వరకు స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అస్లం మహమ్మద్ ఉస్మాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ, విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి డెవలప్మెంట్ కమిషనర్ ఎం శ్రీనివాస్, జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ రోషిని అపరంజి వారి ఆదేశాల మేరకు స్వచ్ఛత పక్ష వారోత్సవాలు ఏపీఐఐసీ బిల్డింగ్ ప్రొడక్ట్స్ సెజ్ జరుపుకుంటున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అక్టోబర్ ఒకటవ తేదీన ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటలనుండి 11 గంటల వరకు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ప్రివెంటివ్ ఆఫీసర్ వంశీ రాఘవేంద్ర, సెక్యూరిటీ గేట్ సిబ్బంది, వివిధ సెజ్ కంపెనీల ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం అభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులోని రజక కల్యాణ మండపం అభివద్ధికి తన వంతు కషి చేస్తానని ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి దంపతులు తెలిపారు. శనివారం కల్యాణ మండపాన్ని సందర్శించారు. మండపం నిర్మించి 20 సంవత్సరాలు కావడంతో పైన షెడ్డు నిర్మాణానికి తనవంతు చేయూతనందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి యాదాల రత్నభారతి, ఎంపిటిసి తాటి అనురాధ, భీమవరపు శివనాగేశ్వరరావు, మద్దిసాని నాగేశ్వరరావు, డైరెక్టర్లు పేరాల చెన్నకేశవులు, కంచర్ల సుధాకర్, పి.కోటయ్య, బాలకష్ణ, అశోక్, జెట్టి శ్రీను, జి.అశోక్, గండు హరిబాబు పాల్గొన్నారు.

దేవస్థానంలో కలెక్టర్ దంపతులు

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సందర్శన

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాత శింగరాయకొండ శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని శనివారం కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ విజయ్‌కష్ణన్ దంపతులు సందర్శించారు. శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి పక్షోత్సవాల సందర్భంగా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కుటుంబ సమేతంగా దేవస్థానాన్ని సందర్శించారు. చైర్మన్ పామర్తి మాధవరావు ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి లక్ష్మీనరసింహచార్యులు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చరిత్రను కలెక్టర్ దినేష్ కుమార్ సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ విజయ్ కష్ణన్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులతో పాటు తహశీల్దార్ సిహెచ్ ఉష, ఆర్ఐ తన్నీరు తిరుమలరావు, డైరెక్టర్ గోకరాజు పాపయ్యనాయుడు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని మట్టిగుంట గ్రామ సర్పంచ్ పాలేరు అనీలాకుమారి, నాగేశ్వరరావుల అల్లుడు గోపి ఇటీవల మద్దిరాలపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారి కుటుంబాన్ని శనివారం ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి దంపతులు పరామర్శించారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో లిడ్ క్యాంపు డైరెక్టరు కంచర్ల సుధాకర్, జడ్పిటిసి యాదాల రత్నభారతి, ఎంపిటిసి తాటి అనురాధ, పి.కోటయ్య, బాలకష్ణ, జెట్టి శ్రీను, మద్దిసాని నాగేశ్వరరావు ఉన్నారు.

పార్టీలకతీతంగా పేదలందరికీ సంక్షేమం..

వైసీపీ కొండపి ఇన్‌ఛార్జి వరికూటి

ప్రజాశక్తి-టంగుటూరు

కుల, మత, ప్రాంతీయ వర్గాలు లేకుండా పార్టీలకతీతంగా ప్రతి నిరు పేదకూ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం సందర్భంగా శనివారం టంగుటూరులోని అశోక్ బాబు నివాసంలో అశోక్ బాబుతో పాటు వారి సతీమణి లక్ష్మి, కుమారుడు గౌతమ్ లకు వైద్యాధికారులు వైద్య పరీక్షలు చేశారు. టంగుటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి బాలాజీ అశోక్ ఆధ్వర్యంలో అశోక్ బాబు కుటుంబానికి బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, జెసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఈఓపిఆర్డి నర్రా జగదీష్ బాబు, నాయకులు మన్నం వెంకయ్య, పేరూరి కమలాకర్, ఎంఎల్ హెచ్ పీ లు రజిత, స్పందన, అనురాధ, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేయించుకుంటున్న వైసీపీ కొండపి ఇన్‌ఛార్జి వరికూటి

శింగరాయకొండ: పేదల సంక్షేమ వైపు చూస్తున్నది ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని వైసిపి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. శనివారం శింగరాయకొండ మండలం పాకలలో జగనన్న ఆరోగ్య సురక్ష ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎండిఓ ఎస్.కె జమిఉల్లా, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఒంగోలు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మాధవీలత, డాక్టర్ సరస్వతి, డాక్టర్ ఉజ్వల, డాక్టర్ వంశీధర్, డాక్టర్ వీరేంద్ర కుమార్, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాగర్, డాక్టర్ రూపతో పాటు ఆరోగ్య పర్యవేక్షకులు మసూద్ అలీ పాల్గొన్నారు.

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

సీయర్ సివిల్ జడ్జి ఎన్.విజయ్‌బాబు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మలినేని సుశీలమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, కందుకూరు కోర్టు ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిర్మూలన కోసం ఉన్న చట్టాలను గురించి న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు శనివారం చేశారు. ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ఎన్.విజయ్ బాబు మాట్లాడారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గోపాల కష్ణమూర్తి అధ్యక్షత వహించారు. అతిథిగా సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ శృతిమించిన ర్యాగింగ్ విద్యార్థి భవిష్యత్ వినాశనానికి దారి తీస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది హరికోటేశ్వరరావు, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, అధ్యాపకులు డాక్టర్ రాచకొండ శ్రీనివాసులు, మోహన్, రవీంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీయర్ సివిల్ జడ్జి ఎన్.విజయ్‌బాబు

ప్రజల వద్దకే నాణ్యమైన వైద్యసేవలు

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వద్దకే నాణ్యమైన వైద్య సేవలు వచ్చాయని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జిల్లా వ్యాప్తంగా శనివారం మొదలయ్యాయి. పర్చూరు మండలం నూతలపాడు గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ లాంఛనంగా ప్రారంభించారు. పర్చూరు, ఇంకొల్లు, చీరాల, బాపట్ల మండలాలలో ఆయన విస్తతంగా పర్యటించారు. వైద్య శిబిరాల ఏర్పాట్లను ఆయన నిశితంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆయుష్మాన్ భవ బీమా కార్డులు, మందులను జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ ప్రజలకు పంపిణీ చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ తెలిపారు. పర్చూరు మండలం నూతలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల విభాగం, డాక్టర్లు పరిశీలించే విభాగం, రక్త నమూనాల సేకరణ కౌంటర్, హెల్ప్ డెస్క్, లేబరేటరీ, ఔషధాల విభాగాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించే ప్రత్యేక విభాగాలను ఆయన పరిశీలించారు. పెద్ద జబ్బులు ఉంటే అలాంటి వారిని పెద్ద ఆసుపత్రులకు తరలించి ఉచిత వైద్యం ప్రభుత్వమే అందిస్తుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగానే ఆపరేషన్లు చేస్తామన్నారు. ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. చీరాల మండలం దేవినూతల గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. 1,639 మంది జనాభా ఉంటే 215 మందికి వైద్య పరీక్షల కోసం టోకెన్ లు ఇవ్వడం ఏమిటని అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు వ్యవసాయ శాఖ జెడి షేక్ అబ్దుల్ సత్తార్, ఆర్.టి.ఓ. ఏ.చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంచి సేవలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇన్‌ఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. 410 మందికి టోకెన్లు ఇవ్వడం, ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటును ఆయన ప్రశంసించారు. ప్రజలకు మేలు జరగాలి, పేదలకు రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందించగలిగితే ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోగలమన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీవో రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బి సిఐగా సూర్యనారాయణ

విఆర్‌కి స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ సిఐగా పనిచేస్తున్న ఎ.శ్రీనివాస్ రేంజ్ విఆర్ కి వెళ్లారు. ఆయన స్థానంలో ఇంకొల్లు సిఐగా విధులు నిర్వర్తిస్తున్న సూర్యనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు.

వైసిపి మండల అధ్యక్షులుగా రవికుమార్‌రెడ్డి

ఘనంగా సత్కరించిన వరికూటి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సామంతుల రవికుమార్‌రెడ్డిని నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. శనివారం నాడు సామంతుల రవికుమార్‌రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు ఘనంగా సత్కరించారు. గత వారం రోజుల క్రితం మండల పార్టీ అధ్యక్షులను ప్రకటించినప్పటికీ పూర్తిస్థాయిలో రాకపోవడంతో అన్ని నియోజకవర్గాలు మండలాల వారీగా ప్రకటించడం జరిగింది. సామంతుల రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శింగరాయకొండ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గతంలో కంటే ఎక్కువ మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక వెంకటాయపాలెం రోడ్డులోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎంజెపి పాఠశాల ప్రిన్సిపల్ కొమ్ము రాజారావు తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్ శ్రీను, జె జగదీష్, వై కార్తీక్ లు ఇటీవల సింగరాయకొండలో ఎస్‌జిఎఫ్ సంస్థ నిర్వహించిన వాలీబాల్ జిల్లాస్థాయి క్రీడల పోటీలకు హాజరయ్యారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టంగుటూరు ఎంజెపి విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కొమ్ము రాజారావుతో పాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్రస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలకు వెళుతున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. శనివారం స్థానిక నారాయణ పాఠశాలలో డాడ్జ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి రాహుల్,ఉపాధ్యక్షులు మండవ గోపి, పాఠశాల ప్రిన్సిపాల్ యలగాల రామకృష్ణ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్,1,2 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి మోరబోయిన సుబ్బారావు, కోశాధికారి దొండపాటి రామిరెడ్డి పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణిస్తే చర్యలు

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు శనివారం నిర్వహించారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్స్, ఇసుకతో నింపిన డ్రమ్స్, బారికేడ్లు లను ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు శిరస్సుకు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, వాహనాలలో పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణిస్తే వాహనచోదకుడిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. శనివారం ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రొన్ ఏరియాలలో నో యాక్సిడెంట్ డే బందోబస్తు నిర్వహిస్తూ వాహనదారులకు, వాహన చోదలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ యొక్క ఆవశ్యకతను, వాహనాలలో పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణిస్తే కలిగే అనర్థాల గురించి వివరించారు.

'జగనన్న సురక్ష'.. ప్రతి ఇంటికీ ఆరోగ్యరక్ష

ప్రజాశక్తి - రేపల్లె

ప్రతి పేదవానికి సొంత ఇల్లు ఉండాలనే ఆశయంతో సిఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నారని ఎంపి మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. రాష్ట్రంలో 35లక్షల మంది పేదలకు నివేసిన స్థలాలు ఇచ్చి జగనన్న కాలనీలు నిర్మాణం చేస్తున్నారని అన్నారు. శనివారం పట్టణంలోని అరుంధతి నగర్‌లోని జగనన్న కాలనీలో ఆయన శనివారం పర్యటించారు. పట్టణానికి అతి సమీపంగా భూమి కొనుగోలు చేసి 3200మందికి పట్టాలు ఇచ్చామన్నారు. ఇప్పటివరకు సుమారు 2వేల వరకు గృహాలు నిర్మించు కున్నారని చెప్పారు. ప్రత్యేకంగా ఎస్టీల కొరకు స్వచ్ఛంద సేవా సంస్థతో మాట్లాడి 120ఇళ్లను నిర్మించామని చెప్పారు. 2024ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు గడ్డం రాధాకృష్ణమూర్తి, కమీషనర్ విజయసారథి, హౌసింగ్ డిఈ సుబ్బారావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని కోనేటిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. సుమారు 500మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు బ్యాగులు ఫోల్డర్స్ ను అందజేశారు. శిబిరంలో డాక్టర్ సిహెచ్ రామలక్ష్మి, ఎ శ్రీనివాసరావు, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ గుణ సాయిరాం వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ, జడ్పిటిసి ఉదయభాస్కరి, ఎంపిడిఓ గుమ్మ చంద్రశేఖర్, తాసిల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, నాయకులు గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు (చిన్న బుజ్జి), వైసిపి మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు ఉన్నారు.

కర్లపాలెం సురక్ష సభలో డిపిఒ రాంబాబు

నగరం సురక్ష సభలో ఎంపిపి శ్రీకృష్ణయ్య

యద్దనపూడిలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

యద్దనపూడి : మండలంలోని అనంతవరం ఉన్నత పాఠశాలలో జగనన్న సురక్ష ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. యద్దనపూడి ఎంపిడిఒ కృష్ణ కుమారి మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపులో అన్ని రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు చేసి మందులు ఇస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో 172మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సుభాషిణి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ స్టాన్లీ, ఉప సర్పంచ్ శ్రీనివాసబాబు, ప్రత్యేక అధికారి ఎన్ మోహనరావు, డాక్టర్లు లక్ష్మి గౌరి, వంశీకృష్ణ, హరికృష్ణ, వీరేంద్ర, పంచాయితీ కార్యదర్శి చరణ్, 4ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నగరం : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ఎంపిపి చింతల శ్రీ కృష్ణయ్య అన్నారు. మండలంలోని కారంకివారి పాలెంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్ సైదా నాయక్, ధూళిపూడి వైద్యాధికారి భవానిశ్రీ, తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ పాల్గొన్నారు.

కర్లపాలెం : ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తి ని ఆరోగ్యంగా ఉంచాలనే లక్ష్యంతో సిఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని డిపిఒ దాసరి రాంబాబు అన్నారు. మండలంలోని చింతాయపాలెంలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, జడ్పిటిసి పిట్ల వేణుగోపాలరెడ్డి, ఎంపీటీసీ రాతంశెట్టి లక్ష్మణ్, తహశీల్దారు కేశవ నారాయణ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఉమ్మడి ప్రకాశం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ అన్నారు. స్థానికంగా శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మంగళగిరి సమీపంలోని ఎన్ఆర్ఐ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ షేక్ రేష్మ, డాక్టర్ సుహాన, డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రావ్య మార్టూరు ప్రభుత్వ వైద్యశాల సూపెర్నెంటెండెంట్ అశోకేరెడ్డి, సిబ్బందిని అభినందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామరాజు వెంకట శ్రీనివాసరావు, ఎంపిడిఒ తోట కృష్ణకుమారి, సర్పంచ్ భూక్య సుమిత భాయి, ఎంపీపీ భూక్యా శాంతి బాయ్, పంచాయితీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, గర్నెపూడి రవిచంద్, జిల్లావక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న షాలేంరాజు

ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పిరాట్లంక గ్రామ శివారు చెన్నుపల్లి వారిపాలెంలో ఖైతేపల్లి వంశీయుల బంధు, మిత్రుల ఆత్మీయ కలయిక శనివారం పండుగ వాతావరణంలో అత్యంత కోలాహలంగా జరిగింది. గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు తల్లిదండ్రుల నివాసం వద్ద వేమూరు నియోజకవర్గ స్థాయిలో షాలెంరాజు బంధువులు, మిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు కలుసుకున్నారు. బాల్యమిత్రులతో గత స్మృతులు నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు మనసు విప్పి సంభాషించుకున్నారు. వీరి ఆత్మీయ కలయిక ఆ గ్రామ వాసులకు, చుట్టుప్రక్కల వారికి ఆహ్లాదకర వాతావరణంగా అనిపించింది. నిత్యం ప్రజలతో మమేకమై అనేక సమాజ, సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ పలువురికి సహాయ సహకారాలు అందిస్తూ, ఆపన్నులను ఆదుకుంటున్న ఫౌండేషన్ అధినేత షాలెంరాజు, ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొని మరింతగా పేద బడుగు బలహీన వర్గాలకు ఇతోధిక సేవలు అందించాలని పలువురు సూచించారు. స్పందించిన షాలెంరాజు అభిమానుల, బంధువుల సూచనల మేరకు నియోజకవర్గ ప్రజలు, యువత అభీష్టం మేరకు ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

యోగాలో మెలుకువలు చెబుతున్న నిపుణులు మల్లీశ్వరి

యోగాతో ఆరోగ్య ప్రయోజనాలు

ప్రజాశక్తి - బాపట్ల

యోగాతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని యోగ మెడిటేషన్ నిపుణులు మానం మల్లీశ్వరి అన్నారు. స్థానిక మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో మొదటి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థినిలకు నాలుగు రోజులపాటు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ శనివారం ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుండి 30వరకు నిర్వహించిన యోగాపై ఆమె అనేక నూతన అంశాలను వివరించారు. విద్యార్థినులకు యోగాలో అనేక మెళకువలను తెలిపారు. యోగ ఇన్ స్ట్రక్టర్ డి శైలజ మాట్లాడుతూ విద్యార్థినులకు యోగా చేయటం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు వివరించారు. నాలుగు రోజులు జరిగిన యోగా ప్రత్యేక కార్యక్రమాలకు సైకాలజిస్ట్, మాల్ టెక్ సొల్యూషన్ సీఈవో డాక్టర్ పి సందీప్, కళాశాల ప్రిన్సిపాల్ కె మధు కిరణ్, వైస్ ప్రిన్సిపల్ జి శ్రీనివాసరావు, ఐ హరిత, ఓ శ్రీదేవి పాల్గొన్నారు.

బలరాం కాలనీలో అస్తవ్యస్త డ్రైనేజీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక బలరాం కాలనీ, ఎస్సీ కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారింది. ఉన్న డ్రైనేజీ కాలువలు పూడికతో నిండి ఉన్నాయి. మురికి నీరు ఎక్కడికక్కడే తిష్ట వేసింది. డ్రైనేజీలలో మురికి నీరు తొలగించే నాధుడే లేరు. దీంతో దోమ కాటుకు గురవుతున్నామని ఆయా కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో ఏడాదిగా పనులలో లేరు. పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్యంపై కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య లోపంతో రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసనలు వెదజల్లుతుందని చెబుతున్నారు. బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించడం లేదని ప్రజలు చెబుతున్నారు. దోమలు నిర్మూలనకు ఫాగింగ్ కూడా చేయడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పేరుకు పోయిన మురుగు తొలగించి రోగాలు ప్రబల కుండా కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆరోగ్యఆంధ్రగా మార్చడమే లక్ష్యం

ప్రజాశక్తి - పర్చూరు

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అద్భుతమైన పథక మని పర్చూరు వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, యద్దనపూడి జడ్పిటిసి లక్ష్మీ, షేక్ బాబుల్లా, తోకల కృష్ణమోహన్, కోట హరిప్రసాద్, ముప్పాళ్ళ రాఘవయ్య, ఉస్మాన్, బండారు ప్రభాకర్, తులసి నాగమణి, గోపతోటి బాబూరావు, జంగా అనీల్, గాదె సురేష్, గర్నెపూడి సర్పంచ్ బిరుదు నాగేంద్రం పాల్గొన్నారు.

ఆమంచి కృష్ణమోహన్

ప్రజల వద్దకే నాణ్యమైన వైద్యం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ప్రజల వద్దకే నాణ్యమైన వైద్య సేవలు వచ్చాయని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ చెప్పారు. వంకాయలపాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన శనివారం పరిశీలించారు. గ్రామంలో 1,150 మంది జనాభా ఉండగా 436మందికి వైద్య పరీక్షలు చేయ డానికి టోకెన్లు ఇచ్చిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలనే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆయుష్మాన్ భవ బీమా కార్డులను ప్రజలకు అందించారు.

జెసి చామకూరి శ్రీధర్

ప్రజల ఆరోగ్యానికి భరోసా 'సురక్ష'

ప్రజాశక్తి - వేటపాలెం

జగనన్న సురక్ష ప్రజల ఆరోగ్యానికి భరోసాని స్తుందని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని కొత్తపేట సచివాల యంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ నిర్వహించినారు. కార్యక్రమములో స్పెషల్ ఆఫీసర్ రాజా డెబోర, ఎంపిడిఒ సిహెచ్ రూతమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఎం జయరాజు, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, ప్రైవేట్ డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వెలుగు సిబ్బంది, ఏఎన్ఎంలులు, సిహెచ్ఓలు పాల్గొన్నారు.

కరణం వెంకటేష్

సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా?

ప్రజాశక్తి - రేపల్లె

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో చేపట్టిన ధర్నాకు అనుమతి లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టడాన్ని ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కుమార్ ఖండించారు. అక్రమ అరెస్టులకు నిరసనగా రేపల్లె బస్టాండ్ సెంటర్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగాన్ని అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నాడని, వాస్తవానికి ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. నాడు - నేడు, అమ్మఒడి, విద్య దీవెన, వసతిదీవెన పథకాల వల్ల విద్యారంగం స్వరూపం మారిపోయిందని చెప్పుకునే ప్రభుత్వం అర్హులైన విద్యార్థులందరికీ ఇవ్వడంలేదని అన్నారు. నష్టపోయిన విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. వాటిని పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదన్నారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకుండా మంచి చదువులను ఎలా అందిస్తారని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం డీఎస్సీ ప్రకటిస్తానని హామీ ఇచ్చి 4సంవత్సరాలైన ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా ఏరకంగా అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులను పూర్తిగా విస్మరించారని అన్నారు. గడిచిన 4సంవత్సరాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచకుండా విద్యార్థులపట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. ఇలాంటి సమస్యలు అడిగేందుకే విజయవాడలో ధర్నాకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేశారని అన్నారు. ఇప్పటికైనా ఎస్ఎఫ్ఐ నాయకులతో చర్చలు జరిపి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సూర్య, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు వైఖరిపై నిరసన ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

వెదుళ్లపల్లి ఎస్ఐగా అనిత

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

మండలంలోని వెదుళ్ళపల్లి ఎస్సైగా మన్నవ అనిత శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఆమె చీరాల వన్‌టౌన్, టూ టౌన్ స్టేషన్లలో ఎస్సైగా పని చేశారు. ప్రస్తుతం కారంచేడు పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ బదిలీపై వెదుళ్ళపల్లికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న నాగ శ్రీను బదిలీపై యద్దనపూడి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై అనిత మాట్లాడుతూ తన పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. నేరాలు అరికట్టడంలో తొలి ప్రాధాన్యతగా పని చేస్తానని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమాదాలు లేకుండా చూస్తానని చెప్పారు.

ఎస్ఐ మన్నవ అనిత

వినూత్నంగా టిడిపి నిరసన దీక్షలు

అద్దంకిలో ఉరితాళ్లతో నిరసన

చీరాలలో అర్ధనగ్న దీక్షలు

సాయంత్రం పళ్లాల మోత

పర్చూరు నిరసన దీక్షలో టిడిపి నేతలు

అద్దంకి నిరసన దీక్షలో టిడిపి నేతలు

చీరాల దీక్షలో చొక్కాలు విప్పుకుని నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గౌడ సామాజిక వర్గ నాయకులు టిడిపి కార్యాలయంలో శనివారం రిలే నిరాహార దీక్షలు చేశారు. దీక్షల్లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జయప్రకాష్ నారాయణ మాట్లాడారు. కల్లుగీత కార్పొరేషన్ ద్వారా 4ఏళ్ళ పాలనలో బడ్జెట్ కేటాయింపులు ఒక్కపైసా ఇవ్వలేదని అన్నారు. టిడిపి ప్రభుత్వం కల్లుగీత తాటి చెట్లకు పన్ను రద్దు చేసారని గుర్తు చేశారు. చంద్రబాబు రాష్ట్రాన్ని 20ఏళ్లు ముందుకు తీసుకువెళ్తే జగన్ సిఎం అయ్యాక రాష్ట్రాన్ని 20ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

చీరాల : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో 18రోజు రిలే నిరాహారదీక్షలు శనివారం చేశారు. ఎస్‌సిసెల్ నాయకులు దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు డేటా నాగేశ్వరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాతం విజయబాబు, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామప్రసాదు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ఉసురుపాటి సురేష్, ఎస్సీ సెల్ కార్యదర్శి కాగిత మంగపతి మాట్లాడారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ కాగిత ఆంటోని, కట్టెం వంశీకృష్ణ, పట్టణ కార్యదర్శి కొండ్రు రత్నబాబు, అనపర్తి రత్నబాబు, పులిపాటి శేఖర్ బాబు కాగితాల శ్యాంబాబు, మాసరి రాజు, దుడ్డు శామ్యూల్, ఉసిరిపాటి సన్నీ, తేళ్ల రూబేను, దగ్గుబాటి వెంకటరావు, దార్ల దేవిద్రాజు, జి నాని, కె హేమంత్ కుమార్, ఎస్‌కె సాజిత్, దుడ్డు అంకమ్మరావు, వీర్నపు రంగరాజు, పి నాగేశ్వరరావు, గొట్టిముక్కల కిషోర్, గజవల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే దీక్షలు చేశారు. కొద్దసేపు మోకాళ్ళపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. దీక్షలో చిన్నగాంజం మండలానికి చెందిన టిడిపి నాయకులు పొద వీరయ్య, అసోది సుబ్బారెడ్డి, వి వెంకయ్య, బి శ్రీనివాసరావు, రాయని ఆత్మరావు, ఎన్ శ్రీను, కె లాజర్, పి తిరుమలరావు పాల్గొన్నారు.

కారంచేడు : చంద్రబాబు అక్రమ అరెస్టును, రిమాండ్ ను వ్యతిరేకిస్తూ టిడిపి సీనియర్ నాయకులు, పర్చూరు ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో శనివారం 22వ రోజు దీక్షలు చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే నినాదాలు చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతం అవ్వాలని కోరారు. కంభంపాటి నరేం ద్ర, పాతూరి ఆదిలక్ష్మి, పాతూరు శివరాం, తాళ్లూరి అనిల్ కుమార్, బోయిన శీను, విలేకరు శీను, కాలేషా వలి, మస్తాన్, సాయి పాల్గొన్నారు.

రేపల్లె : చంద్రబాబుపై రాజకీయం కక్షతో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని టీడీపీ సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు గాడి తప్పాయని ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే దీక్షలు 17వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో శనివారం హోమం నిర్వహించారు. బాబుతోనే భావిషత్ గ్యారెంటీ, సైకో పోవాలి సైకిల్ రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనగాని శివ ప్రసాద్, ధర్మ తేజ, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, చెన్ను నాగమల్లేశ్వరరావు, మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

అద్దంకి : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం 18వ రోజు ప్రశాంతంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. దీక్షలో కొరిశపాడు మండల టిడిపి కన్వీనర్ చెన్నుపాటి హరిబాబు, పిన్నెక శ్రీనివాసరావు, విక్రమ్, కృపా నాగేశ్వరరావు, ఆరుసాల గురు బాబు, సురేంద్రరెడ్డి, సాఫ్ట్వేర్ యువత కూర్చున్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి గండే ఎస్కేల్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతి ఏమీ లేదని, చంద్రబాబును మానసిక క్షోభకు గురి చేసేందుకే అక్రమ అరెస్టు చేయించారని అన్నారు. అంతకు అంత తిరిగి పుచ్చుకునేందుకు సీఎం జగన్ సిద్ధంగా ఉండాలని అన్నారు. కారుసాల గురుబాబు మాట్లాడుతూ ప్రతిపక్షాన్ని అక్రమ అరెస్టులతో భయభ్రాంతులను చేసి మరల అధికారంలోకి రావాలనుకుంటున్న సీఎం జగన్ త్వరలో దిమ్మతిరిగే ప్రజా తీర్పు చూస్తాడని అన్నాడు. ఉరితాళ్లతో ఉచ్చులు బిగించుకొని వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల లక్ష్మణ దాస్, చేబ్రోలు సుబ్బయ్య, జి కొండలు, బి చిరంజీవి, డి సత్యనారాయణ, టీ వరప్రసాద్, కె వంశికృష్ణ, బి సాంబయ్య పాల్గొన్నారు.

మోత మోగించిన టిడిపి

బాపట్లలో పళ్లాలు మోగిస్తున్న కార్యకర్తలు

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక టిడిపి కార్యాలయం వద్ద శనివారం రాత్రి ప్లేట్లతో మోత మోగించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో స్టీలు పళ్లాలతో టిడిపి నాయకులు మోత మోగించారు. రాత్రి 7 నుండి 7.05 నిముషాలు వరకు తాడేపల్లి ప్యాలెస్?లోని జగన్?కు వినిపించేలా మోత మోగించాలన్నారు. ప్లేట్?పై గరిటెలతో పెద్ద ఎత్తున శబ్దం చేస్తూ మోత మోగించి, విజిల్స్ వేసి నిరసన తెలిపారు. పట్టణంలో 4వ వార్డ్ పార్కు వద్ద టిడిపి, జనసేన నాయకులు మోత మోగించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అద్దంకి సోమశేఖరరావు, శ్రీకాంత్, పువ్వాడ ప్రసాద్, జనసేన నాయకులు శ్రీనాథ్ పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియాక పత్రాలు అందజేస్తున్న ఎంపిపి

వాలంటీర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో ఖాళీగా ఉన్న రెండు వాలంటీర్ పోస్టులకు శనివారం నియమింప బడిన అభ్యర్థులకు ఎంపీపీ డివి లలిత కుమారి చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియామక పత్రాలను అందించిన అనంతరం ఆమె మాట్లాడారు. వాలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా పనిచేయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. బాగా పని చేసే వారికి ప్రత్యేక గుర్తింపుగా అవార్డులు ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయభాస్కరి, మండల అధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, ఎవో జలజ, ఎపీఎం శ్రీమన్నారాయణ, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు ఉన్నారు.

దోమలకు ఫాగింగ్ ప్రారంభిస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో ఫాగింగ్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

దోమల నిర్మూలనకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఫాగింగ్ నిర్వహించారు. గత కొద్దిరోజులుగా మార్టూరులో దోమల బెడద విపరీతంగా ఉన్న నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలకుండా రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు పర్యవేక్షణలో దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టారు. స్థానిక విద్యానగర్‌లో ఫాగింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దోమకాటుతో ఏ ఒక్కరు ఇబ్బందులు పడకుండా గ్రామంలో ఫాగింగ్ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కోశాధికారి చెరుకూరి నాగేశ్వరరావు, జాష్టి సాంబశివరావు, చుండూరి చినబాబు, మాదాల సాంబశివరావు, మోటుపల్లి అంకయ్య పాల్గొన్నారు.

గేదెలకు నట్టల మందులు ఇస్తున్న పశువైద్యులు

నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజశక్తి - చీరాల

మండలంలోని కావురివారిపాలెంలో డాక్టర్ ఎన్‌టిఆర్ ఆహార విజ్ఞాన మరియు సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల, ఆనిమల్ హస్బండరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాకాని విజయ ప్రకాష్ చికిత్స అందించారు. దాదాపు 35 గేదెలకు గర్భకోశ సంబంధిత మందులు అందించారు. 18గేదెలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. చదువు పట్ల చిన్నవయసు నుంచే ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. పెద్దల పట్ల మర్యాదగా నడుచుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ విమల బీరా, బ్లెస్సి సాగర్, పిడి డాక్టర్ ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు.

'స్వచ్ఛతాహి సేవ'

ప్రజాశక్తి - పంగులూరు

'స్వచ్ఛతాహి సేవ' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను శనివారం శుభ్రం చేశారు. 23వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి అధికారి కల్నల్ సునీల్ గౌతం ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి గ్రామ వీధులలో స్వచ్ఛతా కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. పాఠశాల ఎన్‌సిసి అధికారిణి దాట్ల శాంతి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం మనందరి బాధ్యత అని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. స్వచ్ఛభారత్‌ను సాధించుటయే గాంధీజీకి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కొప్పోలు రమాదేవి, పాఠశాల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్లు కట్టకపోతే కరెంట్ కట్

ప్రజాశక్తి - బాపట్ల

విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులను చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పట్టణం విద్యుత్ ఏఈ పెరుగు శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. అక్టోబర్ 2న రీడింగ్ వచ్చే సమయానికి బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. తొలగించిన తర్వాత కరెంట్ బిల్లు కట్టామని రశీదు చూపినప్పటికీ తిరిగి సరఫరా ఇచ్చేందుకు 24 గంటల సమయం పడుతుందన్నారు.

అవినీతి పునాదులపై వైసిపి నిర్మాణం : జనసేన

ప్రజాశక్తి - రేపల్లె

అవినీతి పునాధులపై వైసిపి నిర్మాణం జరిగిందని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆరోపించారు. పథకాల పేరుతో వైసిపి రూ.కోట్ల స్కాంలకు పాల్పడుతుందని ఆరోపించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 4వ విడత ప్రారంభిస్తున్న వారాహి విజయ యాత్రను సన్నాహాల కోసం శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ ప్రతిపత్తి లేకుండా జగన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటరీల కు ప్రత్యేక శిక్షణ పేరుతో రూ.కోట్ల స్కాం చేసేందుకు సూట్ కేస్ కంపెనీలను రంగంలోకి దింపారని ఆరోపించారు. జగన్ బటన్ నొక్కటం తప్ప ప్రజల బ్రతుకులు మార్చటానికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పక్షాల పాత్ర కీలక మైందని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలనుకోవడం ప్రజాస్వామ్యానికి వైసిపి సమాధి చేయడమే అవుతుందన్నారు. రాజకీయాలలో మార్పులు రావాలనే ఆశయంతో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రతో ప్రజాల్లోనికి వస్తున్నారని తెలిపారు. అధికార వైసిపికి బుద్ధి చెప్పేందుకు వారాహి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, నగరం అధ్యక్షులు గోపరాజు ఉదయకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు త్రినాద్, రేపల్లె రూరల్ అధ్యక్షులు జానకీ రామయ్య, మల్లి, జల్సా నాయుడు, జగదీష్, పూర్ణ, అంకమ్మరావు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో జనసేన నేతలు

ఫలించిన చేనేత కార్మిక సంఘాల ఆందోళన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత కార్మిక సంఘం నాయకులు పలుదఫాలుగా చేసిన ఆందోళనలు ఫలించాయి. ఎట్టకేలకు చేనేత కమీషనర్ కార్యాలయం నుండి పర్సనల్ ఇన్చార్జిలను నిర్మిస్తున్నట్లుగా శనివారం ఆదేశాలు అందాయి. భట్టిప్రోలు పరిసర ప్రాంతాల చేనేత కార్మిక సంఘాలు చేపట్టిన ఆందోళన ఫలితం నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాలకు ఊరట లభించింది. 2013లో జరిగిన ఎన్నికల అనంతరం 2018తో పాలకవర్గం పదవీకాలం ముగిసింది. అప్పటి టిడిపి ప్రభుత్వం, అనంతరం వైసిపి ప్రభుత్వం కూడా నామినేటెడ్ కమిటీని నియమిస్తూ వచ్చింది. ఈ కమిటీ పాలన కూడా జులై నెలతో ముగిసిపోవడంతో గడచిన 3నెలల నుండి పాలకవర్గం లేకపోవడంతో సహకార సంఘాల ద్వారా జరగాల్సిన లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి. భట్టిప్రోలు చేనేత కార్మిక సంఘ చేపట్టిన ఆందోళన తోపాటు ఇటీవల మంగళగిరిలోని కమీషన్ కార్యాలయం వద్ద కూడా ధర్నా చేశారు. స్పందించిన అధికారులు, ప్రభుత్వం ఎట్టకేలకు కదిలింది. కార్మిక సంఘాలతో పాటు ప్రజాశక్తి కూడా విశేష కథనాలు ప్రచురించడంతో ప్రభుత్వం స్పందించినట్లు అయిందని చేనేత కార్మిక సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. పూర్తిస్థాయిలో సంఘాలకు బోర్డు ఏర్పాటు చేయాలని చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు.

డాక్టర్ వి.కేశవకు జాతీయ అవార్డు

అవార్డు అందజేసిన తెలంగాణ గవర్నర్ తమిళసై

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వైద్యరంగంలో చేసిన విశేష సేవలకు గానూ ప్రముఖ హార్ట్ స్పెషలిస్ట్, అమృత హార్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వి.కేశవకు జాతీయస్థాయి అవార్డు లభించింది. ఏసియా టుడే 'ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్ 2023' దక్షిణ భారతదేశ విభాగంలో డాక్టర్ వి.కేశవకు ఈ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వి.కేశవకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై అవార్డును అందజేసి అభినందించారు. ప్రకాశం జిల్లాలో ఎంతోమంది హృద్రోగులకు హార్ట్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ వి.కేశవ ప్రజల అభిమానం చూరగొన్నారు. డాక్టర్ వి.కేశవకు జాతీయస్థాయి అవార్డు రావటం పట్ల పలువురు వైద్యులు అభినందనలు తెలియజేశారు.

అవార్డు అందుకుంటున్న డాక్టర్ కేశవ

రాజీనామా పత్రాన్ని చూపిస్తున్న పాపారావు

వైసిపికి 'పాపారావు' రాజీనామా..

ప్రభుత్వ విధానాలే కారణమన్న సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

ప్రజాశక్తి-బాపట్ల

గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రజలకు సమాధానం చెప్పుకోలేక బాపట్ల జిల్లా లంకెవానిదిబ్బ గ్రామపంచాయతీ సర్పంచి, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం తెలిపారు. లంకెవాని దిబ్బ సర్పంచ్‌గా రెండో సారి ప్రజల ఆమోదంతో సర్పంచిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 13,344 పైచిలుకు గ్రామ పంచాయతీ సర్పంచులు గ్రామ పంచాయతీలో ప్రజల సమస్యలను తీర్చలేక ఎంతో ఆవేదనతో ఉన్నారని తెలిపారు. కనీసం గ్రామ పంచాయతీ సచివాలయాల్లో కుర్చీ లేక, గౌరవం లేక, నిధులు లేక, అభివృద్ధి లేక ఎంతో నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్నామన్నారు. ఈ అంశాలపై పలు మార్లు తాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి ఉన్నామన్నారు. గడిచిన మూడేళ్లలో అనేక ఇబ్బందులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పడుతూనే ఉన్నామన్నారు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పాపారావు పేర్కొన్నారు. రాజీనామా లేఖను తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ విధానాలు గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని పాపారావు చెప్పారు.

ఊరచెరువులో చెత్తను డంపింగ్ చేయొద్దు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఊరచెరువులో చెత్తను డంపింగ్ చేయరాదని సిపిఎం డిమాండ్ చేసింది. ఆ పార్టీ ప్రతినిధి బృందం శనివారం డంపింగ్ చేసే ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ ఊర చెరువులో చెత్తను డంప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. చెత్త వల్ల వచ్చే పొగకు, దుర్వాసనకు మార్కెట్లో ఉండే ప్రజలతో పాటు అటుగా వెళ్లే ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. గతంలో ఊర చెరువులో చెత్తను డంప్ చేసిన వెంటనే ట్రాక్టర్ ద్వారా తరలించేవారని, ఇప్పుడు ఆ పని చేయడం లేదని విమర్శించారు. దీనివల్ల ప్రజలు చాలా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చెత్తను అక్కడ డంప్ చేయకుండా నేరుగా దశరాజుపల్లి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు టి.మహేష్, నగర నాయకులు మారెళ్ల సుబ్బారావు, శాఖ కార్యదర్శి నరసింహారావు, సుబ్బారావు పాల్గొన్నారు.

సిపిఎం బృందం పరిశీలన

పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ప్రజారోగ్యం కోసమే జగనన్న సురక్ష: టిజెఆర్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ప్రజారోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష అని స్థానిక శాసనసభ్యులు టిజెఆర్.సుధాకర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగుండూరు జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణలో శనివారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపిపి నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులతో పాటు జడ్‌పిటిసి యాదాల రత్నభారతి ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జయమణి, ఇఒఆర్‌డి ఏవివి కుమారి, తహశీల్దార్ సుజన్‌కుమార్, పిఆర్ డిఇ కృష్ణమోహన్, ఏఎంసి ఛైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, సర్పంచ్ జయమ్మ, పి.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

మద్దిపాడు: మల్లవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు మండవ అప్పా రావు, ఎంపిపి వాకాఅరుణ - కోటిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొత్తపట్నం: అల్లూరు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షత నిర్వహించారు. అనంతరం కంటి పరీక్షలు చేసి.. కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, ఎంపిడిఓ పి.సుజాత ఈవోఆర్‌డి బాలచెన్నయ్య, డిప్యూటీ తహశీల్దార్ అర్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ క్రీడలు

రాజకీయ క్రీడలు మొదలయ్యాయి. ఎన్నికల్లో అధికారమే ఎజెండాగా పార్టీలు పావులు కదుపుతున్నాయి. అందుకు కేంద్రం అన్ని రకాలుగా తమ ప్రయోజనాలు కాపాడే వారికి సహకరిస్తోందన్న చర్చ ప్రస్తుతం రాజకీయవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. చంద్రబాబు అరెస్టుతో తెలుగుదేశం అంతర్మథనంలో పడగా.. పాలకపక్షం దాన్నుంచి లబ్ది చేకూరుతుందా? నష్టం జరుగుతుందా? అనే దానిపై దృష్టి సారించింది. చంద్రబాబు అరెస్టుతో ముందు వైసిపి శ్రేణులు సంబరపడినా.. రానురాను దాని వల్ల నష్టమేనన్న పెదవివిరుపు కనిపిస్తోంది. అరెస్టు తీరును అన్ని పార్టీలూ తప్పుపట్టాయి. ఈ పరిణామాలను ఎవరికివారే ఎన్నికల్లో లబ్ది కూర్చుకునే దిశగా పావులు కదుపుతున్నారు. చంద్రబాబు అరెస్టుతో తెలుగుదేశం పార్టీ తన భవిష్యత్ కార్యక్రమాన్ని నిరసన ఉద్యమంగా మార్చింది. ఊరూవాడా నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు ఇదొక ఎజెండాగా తీసుకున్నారు. అరెస్టులపై ప్రజల్లో కదలిక తెచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే వ్యూహం కొనసాగిస్తున్నారు. మొదట దుందుడుకు ఆందోళనలు చేపట్టారు. అరెస్టులు, కేసులతో వెనక్కు తగ్గారు. వ్యూహం మార్చారు. శాంతియుతంగానే ఆందోళనలు చేపట్టాలని తెలుగుదేశం నిర్ణయించింది. దీక్షలు కొనసాగుతున్నాయి. చంద్రబాబు అరెస్టులపై సాగుతున్న తతంగాలను ప్రజల్లోకి తీసుకొనిపోయే యత్నం చేస్తున్నారు. అదే సమయంలో దొంగోట్లపైనా దృష్టి సారించారు. ఈ గొడవల్లో ఉంటే ఇతర అంశాలు పక్కదారి పడతాయనే భావనతో దొంగోట్లు, నియోజకవర్గాల్లో ఇతర సమస్యలపైనా కేంద్రీకరించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం నేతలు తమ భవిష్యత్ ఎజెండాలో నిర్ణయించారు. చంద్రబాబు అరెస్టుతో తెలుగుదేశం క్యాడర్‌లో నిరుత్సాహంతో పాటు డీలా పడతారనే భావనలో వైసిపి నేతలున్నారు. స్కిల్ కేసుపై మంత్రితో పాటు ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్లు పెట్టి ఎదురుదాడి చేశారు. తర్వాత క్రమంగా తగ్గారు.

అయితే చంద్రబాబు అరెస్టు తర్వాత పరిస్థితిపై ఆరా తీసిన ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని కేంద్రానికి చుట్టే యత్నం చేస్తున్నారనే చర్చ ముందుకు వచ్చింది. అక్కడక్కడా కేంద్రం సహకారంతోనే కేసులు పెట్టారనే చర్చను ముందుకు తెస్తున్నారు. అయితే తెలుగుదేశం నేతలకూ తమ నేత అరెస్టు వెనుక అసలు సూత్రధారి బిజెపి అని ఆలస్యంగా బోధపడింది. ఇక్కడ పార్టీ బలపడేందుకు తెలుగుదేశంపై స్వారీ చేయాలనే ఆలోచన ముందుకు సాగలేదు. దీంతో చంద్రబాబు అరెస్టుకు పథకం వేశారనే చర్చ సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వంతో వ్యవహారాన్ని నడిపించారనే ప్రచారం ఇప్పుడు వేగమైంది. చంద్రబాబు అరెస్టులపై వైసిపి వర్గాల్లోనూ మిశ్రమ చర్చ నడుస్తోంది. సీనియర్ రాజకీయ నేతలు మాత్రం దీని వల్ల నష్టమనే అంచనాల్లో ఉన్నారు. రాజకీయంగా ఇలాంటివి నష్టం తప్ప లాభం లేదని గత అనుభవాలను గుర్తు చేస్తున్నారు. స్కిల్ కేసులో అవినీతి కన్నా రాజకీయకక్షతోనే చంద్రబాబుపై కేసు పెట్టారనే అంశమే ముందుకు వచ్చింది. ఏదేమైనా రాజకీయక్రీడలు అధికారం కోసమేనన్న అంశంపై సంశయం లేదు.

అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి. తెలుగుదేశ ఎమ్మెల్యేలు నిరసనలతో సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. చంద్రబాబు అరెస్టులపైనే సభలో గందరగోళం చేశారు. పాలకపక్ష సభ్యులు ఎదురుదాడి చేశారు. దీంతో జిల్లాలో ప్రజాసమస్యలు పక్కదారి పట్టాయి. ఒక్కరూ జనం సమస్యలపై గొంతెత్తలేదు. వివిధ పథకాలపై ప్రభుత్వానికి అనుకూలమైన చర్చల్లో మాట్లాడారు. జిల్లాలో కీలకమైన అంశాలపై దృష్టి సారించలేదు. కరువు వల్ల ఖరీఫ్ దెబ్బతింది. రైతులకు సబ్సిడీపై విత్తనాలు కూడా అందించే పరిస్థితి లేదు. సాగర్ జలాలు లేవు. వరికి విరామం ప్రకటించారు. సాగర్ ఆయకట్టులో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు లేవు. దాన్ని అసెంబ్లీ స్థాయిలో చర్చించాల్సిన అంశం. మూడు, నాలుగు జిల్లాలతో ముడిపడింది. దీనిపైనా ఎవరూ దృష్టి పెట్టలేదు. అక్టోబర్‌లో వెలిగొండ ప్రారంభించాల్సి ఉంది. నిర్వాసితులకు ఇంతవరకూ ప్యాకేజీలు ఇవ్వలేదు. వెలుగొండకు నిధుల విషయంపై సభలో మాట్లాడిన దాఖలాల్లేవు. పశ్చిమ ఎమ్మెల్యేలకు కూడా పట్టలేదు.

వెనుకబడిన జిల్లాకు రూ.10 వేల కోట్లు కేటాయించాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఇటీవలే పాదయాత్ర చేపట్టింది. జిల్లాకేంద్రంలో ధర్నా కూడా చేశారు. అనేక సమస్యలపై వచ్చిన అర్జీలను అధికారులకు అందజేశారు. వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలపై పరిష్కారం కోసం ఎమ్మెల్యేలకూ సిపిఎం జిల్లా కార్యదర్శి లేఖలు పంపారు. జిల్లా వెనుకబాటుపై కనీసం మళ్లీ అసెంబ్లీలోనైనా గళం విప్పాలి.

సిఎం జగన్ సమీక్ష అనంతరం వైసిపి ఎమ్మెల్యేల్లో గందరగోళం నెలకొంది. ఎవరికి టిక్కెట్టు వస్తుందో, ఎవరికి రాదో స్పష్టత లేదు. వైసిపిలో భారీ మార్పుల దిశగా పరిణామాలు నడుస్తున్నాయి. చాలామంది ఆశావహుల్లో నిరాశే కనిపిస్తోంది. సిట్టింగుల పరిస్థితి అంతుచిక్కడం లేదు. సామాజిక సమతుల్యతను పరిగణలోకి తీసుకొని మార్పులు, చేర్పులు చేస్తారా?లేదా? అనేదీ చూడాలి. ప్రస్తుతానికి ఎవరికీ పూర్తి ధీమా లేదు. కొత్త ముఖాలు కూడా తెరపైకి వస్తున్నాయి. మార్పులకు అధిష్టానంలోని పెద్దలే ఆలోచనలు చేస్తున్నారు. బాపట్ల జిల్లాలో పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో రాజకీయ పరిణామాలు ఉత్కంఠంగా మారాయి. పాలకపక్షంలో ముఖ్యనేతలే తమ పాత్రపై అయోమయంలో పడ్డారు.

కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- మెడికల్ క్యాంప్ ఏర్పాటు శుభపరిణామం
- కలెక్టర్ దినేష్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ సూచించారు. నగరపాలక సంస్థ కార్మికుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఉపాస్ హాస్పిటల్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును, పిపిఇ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. ప్రభుత్వం కార్మికుల సేవలను కూడా గుర్తించి వారికి ఆరోగ్య సేవలు అందిస్తుందని వివరించారు. ఈ క్రమంలో పారిశుధ్య కార్మికుల కోసం ఉచితశిబిరం, గుండె, క్యాన్సర్, గైనకాలజీ, చర్మవ్యాధులు, బిపి, షుగర్ తదితర వ్యాధులకు స్పెషలిస్టు డాక్టర్లతో ప్రత్యేకంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేయడంతో పాటు ఉచితంగా మందులు కూడా ఇచ్చేలా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ వైద్యులతో పాటు ఉపాస్ హాస్పిటల్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు కూడా ఇందులో భాగస్వాములు కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్లు వేమూరి సూర్యనారాయణ, వెలనాటి మాధవరావు, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు, వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ గోనుగుంట శ్రీనివాస్, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ నవీన్, ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్యులు సిహెచ్. శ్యామసుందరి, కె.ప్రతిమ పాల్గొన్నారు.